తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల | ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్ | మహబూబాబాద్

గురువారం 5 ఫిబ్రవరి 2026 | పేజీలు : 08




## ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో 38 మంది బాల కార్మికులకు విముక్తి

- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్



**మహబూబాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 04 (జనం సాక్షి):** బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, తప్పిపోయిన చిన్నారుల గుర్తింపు లక్ష్యంగా మహబూబాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జనవరి నెల రోజుల పాటు నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ -12 కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యిందని జిల్లా ఎస్పీ డా. శబరీష్ తెలిపారు. 2026 జనవరి 1 నుండి 31 వరకు నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టి మొత్తం 38 మంది బాలకార్మికులను గుర్తించి విముక్తి కల్పించామని, వారిలో 33 మంది బాలురు, 5 మంది బాలికలు ఉన్నారని వెల్లడించారు. వీరిలో 14 సంవత్సరాల లోపు 4 మంది, 14 సంవత్సరాల పైబడిన 34 మంది చిన్నారులు ఉన్నారని వివరించారు. బాలకార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై మొత్తం 18 ఎఫ్ఐఆర్లు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమం మహబూబాబాద్ మరియు తొర్రూరు డివిజన్ల పరిధిలో పోలీసు శాఖతో పాటు మహిళా శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, విద్యా శాఖ, ఆరోగ్య శాఖ, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, సంబంధిత ఎన్‌జీఓల సమన్వయంతో నిర్వహించబడిందన్నారు. ప్రధానంగా బాలకార్మికులు ఎక్కువగా పనిచేస్తున్న ప్రాంతాలను గుర్తించి వాటిని బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించి, పెట్రోల్ బంకులు, చికెన్ సెంటర్లు, ఇటుక బట్టీలు, మెకానిక్ షాపులు, సూపర్ మార్కెట్లు, హోటళ్లు, బేకరీలు, నిర్మాణ పనులు, వివిధ వ్యాపార సంస్థల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించామని తెలిపారు. ఈ తనిఖీలలో గుర్తించిన చిన్నారులు తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్, బీహార్, గుజరాత్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, కర్ణాటక తదితర రాష్ట్రాలకు చెందినవారుగా గుర్తించామని, సంబంధిత అధికారుల మిగతా 8లో..

# వార్డు మారింది.. ఆదరణ కరువైంది

- ప్రచారానికి పట్టుమని పదిమంది కూడా లేని వైనం
- గండ్ర హరీష్ రెడ్డికి తప్పని భంగపాటు
- రెండు వార్డుల్లో భార్యాభర్తలు నెగ్గేనా..?





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనేత, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డికి భంగపాటు ఎదురయింది. మంజూరునగర్ లో బుధవారం ఆయన నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో పట్టుమని పదిమంది కూడా తన వెంట లేకపోవడం చూస్తే కొత్త వార్డులో ఆయనకు ఆదరణ లేదనేది స్పష్టంగా అర్థమవుతుంది. తన సొంత వార్డులో రిజర్వేషన్ కలిసి రాకపోవడంతో రిజర్వేషన్ అనుకూలంగా ఉన్న మరో రెండు వార్డుల్లో గండ్ర హరీష్ రెడ్డి, ఆయన సతీమణి గండ్ర శోభ లు బీఆర్ఎస్ పార్టీ తరుపున కౌన్సిలర్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు. గత ఎన్నికల్లో 27 వ వార్డు నుండి గెలుపొందిన హరీష్ రెడ్డి కొద్ది కాలం పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ గా పనిచేశారు. ఈసారి 27వ వార్డు ఎస్సీ మహిళకు కేటాయించడంతో ఆయనకు సొంత వార్డులో రిజర్వేషన్ అనుకూలంగా లేకపోయింది. దీంతో పార్టీ అండదండలతో ఇతర వార్డుల్లోకి భార్యాభర్తలు ఇద్దరు ఎంట్రీ ఇచ్చారు. నామినేషన్ వేసి బీఫామ్ లు కూడా తెచ్చుకున్నారు. భార్య భర్తలిద్దరూ వారికి సంబంధం లేని కొత్త వార్డుల్లో పోటీ చేస్తుండడంతో ఆ వార్డుల్లో గండ్ర దంపతుల పప్పులు ఉడికేలా లేవు. ఇద్దరికీ ఇద్దరు ఓటమి బాట తప్పదనే సంకేతాలు కనిపిస్తున్నాయి. సొంత వార్డులో ఉన్నవారిని కాదని, 27వ వార్డుకు చెందిన భార్యభర్తల్లో ఒకరు 10వ వార్డు నుండి, మరొకరు 29వ వార్డు నుండి పోటీ చేయడం పట్ల తీవ్రంగా విమర్శలు వెలువడుతున్నాయి. వడ్డించే వాడు మనవాడైతే చాలు ఏ బంతిలో కూర్చుంటే ఏంటి అనే చందంగా బీఆర్ఎస్ వ్యవస్థ తయారైందనే చర్చలు స్థానికంగా వినిపిస్తున్నాయి. మిగతా 8లో..

# రోడ్డుపై గుంతలు...చెంతన ప్రమాదాలు

- మృత్యు గుంతలుగా మారిన అంతరాష్ట్ర రహదారి
- వరుసగా మూడు రోజులు మూడు ప్రమాదాలు
- మర్మతులు చేపట్టడంలో అధికారుల, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం



**బోథ్,ఫిబ్రవరి 04(జనంసాక్షి) :** అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధుల అసమర్థత వల్ల గుత్తేదారులు ఇష్టానురాజ్యాంగా వ్యవహరిస్తున్నారు. నాసిరకంగా రోడ్లు వేసి చేతులు దులుపుకుంటున్నారు. ధనర్జనే ధ్యేయంగా అడపాదడప రోడ్ల నిర్మాణం చేపడుతున్నారు.అధికారులు అటుపై కన్నెత్తి చూడకుండా వ్యవహరిస్తున్నారు.దీంతో నాలుగు కాలాల పాటు ఉండాల్సిన రోడ్డు మున్నాలా ముచ్చటగానే మిగిలి అధ్వాన స్థితికి చేరుకుంటున్నాయి...ఎక్కడ చూసినా గుంతలు మాత్రమే దర్శనమిస్తున్నాయి.మండలంలోని పొచ్చర ఇ రోడ్డు నుండి అంతరాష్ట్ర రహదారి సొనల మీదుగా కిన్వాట్ వెళ్ళే రహదారి పూర్తిగా గుంతలమయంతో దర్శనమిస్తున్నాయి..ఈ రహదారి గుండా ప్రతి రోజు పదుల సంఖ్యలో ప్రయాణికులు,భారీ వాహనాలు ప్రయాణిస్తున్నాయి. భారీ గుంతలు ఏర్పడటంతో నిత్యం ఏదో ఒక చోట ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి..రాత్రి సమయాల్లో వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు.వెంటనే ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని ఏర్పడ్డ గుంతలను పూడ్చాలని లేనియెడల రోడ్డు పై బైఠాయించి నిరసన తెలియజేస్తామని ఆ రోడ్డు గుండా వెళ్లే ప్రయాణికులు తెలిపారు.

### ఇటీవల వరుసగా మూడు రోజుల్లో మూడు ప్రమాదాలు

లిఈ నెల ఆదివారం రోజున ద్విచక్ర వాహనం పై ఓ ప్రయాణికుడు వెళ్తుండగా గుంతను తప్పించబోయి ప్రమాదానికి గురయ్యారు. ద్విచక్ర వాహనంపై ఉన్న మహిళ స్వల్ప గాయాలతో బయటపడింది. లిసోమవారం ఉదయం వేకువజామున స్థానిక పెద్ద వాగు సమీపంలో సొనల నుండి వస్తున్న కారు పొచ్చర ఫ్యాక్టరీ వైపు నుండి కౌటా గ్రామానికి చెందిన వ్యక్తి ఎదురెదురుగా ఢీకొనడంతో కారు రోడ్డు పక్కన పంట చేల్లోకి దూసుకుపోయింది. స్వల్ప గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. లిమంగళవారం సాయంత్రం పట్నపూర్ నుండి ఆటోలో ఆరుగురు ప్రయాణికులు ప్రయాణిస్తుండగా బోథ్ ఎక్స్ రోడ్డు వద్ద పోలీసులు ఉన్నారణ సంచారంతో సొనల మిగతా 8లో..



## సీఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

- కోటంచ దేవాలయంలో ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఈ నెల 8న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బుధవారం కోటంచలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సంకీర్త్ కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ ముందుగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు, పూజారులు సంప్రదాయ ఆలయ మర్యాదలతో వడివట్టం కట్టి ఘన స్వాగతం పలికారు. అనంతరం దేవాలయ పరిసరాల్లో సీఎం పర్యటనకు సంబంధించి భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, పారిశుద్ధ్యం, త్రాగునీటి సదుపాయాలు, విద్యుత్ సరఫరా తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం పర్యటన సందర్భంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ప్రతి సెక్టార్ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమిస్తామని తెలిపారు. దేవాలయాన్ని సుందరంగా అలంకరించాలని, పటిష్టమైన బారికేడ్లు ఏర్పాటు చేయాలని మిగతా 8లో..

# అవగాహనతో క్యాన్సర్ను అరికట్టవచ్చు

## కోడిమాల శ్రీనివాసరావు, ఫౌండర్, యూత్ ఫర్ సొసైటీ



**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 04 (జనం సాక్షి)** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా యూత్ ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూత్ ఫర్ సొసైటీ ఫౌండర్ కోడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుత రోజులలో మనం తినే ఆహారము వాతావరణ, మార్పులతో వివిధ రకాల క్యాన్సర్లు వస్తున్నాయని దీనిని ముందుగా డిటెక్ట్ చేసి మంచి ఆహార అలవాట్లు ,వ్యాయామం మరియు క్యాన్సర్ పై అవగాహన తో అరికట్టవచ్చు అని అన్నారు. ఇప్పుడు ఎన్నో రకాల టెస్టింగ్స్ మరియు ట్రీట్మెంట్ అందుబాటులో ఉన్నాయని కావున ఎవరు భయపడకుండా ధైర్యంగా, కుటుంబ సభ్యులు మిత్రులు ప్రతి ఒక్కరూ సహకారాలు అందిస్తే తప్పకుండా క్యాన్సర్ నుండి విముక్తి పొందవచ్చు దీనికి ఎంతోమంది సినిమా యాక్టర్లు, సెలబ్రిటీస్ ఉదాహరణలుగా ఉన్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకురాలు స్వప్న గారు, ఎన్ఎస్ఎస్ సీనియర్ వాలంటరీ దేవి శ్రీ ప్రసాద్, రోహిత్, రాజేష్ దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు విజయవంతం చేయాలి



**ఫిబ్రవరి 4( జనం సాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి కళ్యాణ మండపంలో ఈ నెల 19న ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని గారెపల్లిలో ఘనంగా నిర్వహించే జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఉత్సవ ఆడహాక్ కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు బుధవారం గారెపల్లి అయ్యప్ప కళ్యాణ మండపంలో జయంతి ఉత్సవాల నిర్వహణపై సమావేశం నిర్వహించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఉత్సవ ఆడహాక్ కమిటీ ఎన్నుకోవడంతో పాటు అందరి సహకారంతో ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని తీర్మానించడం జరిగింది. గ్రామగ్రామాన శివాజీ మహారాజ్ చరిత్రను వివరించడం, పాఠశాలల్లో చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ నెల 19న నిర్వహించే జయంతి ఉత్సవాలను, ర్యాలీకి అన్ని గ్రామాల నుండి యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కాగలరని ఉత్సవ కమిటీ వారు కోరారు.

## వర్కింగ్ జర్నలిస్టుల హక్కుల సాధన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**శాయంపేట ,ఫిబ్రవరి 4 (జనం సాక్షి)**శాయంపేట మండల కేంద్రంలో వర్కింగ్ జర్నలిస్టుల హక్కుల సాధన కమిటీ కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. గౌరవ అధ్యక్షులుగా చల్ల రాజి రెడ్డి, గౌరవ సలహాదారులుగా కాలేశ్వరం నరసయ్య, అధ్యక్షులుగా కోడిమల రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా చెన్నబోయిన బుచ్చిబాబు, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ అబ్దుల్లా, బాసాని బాలకృష్ణ, కార్యదర్శిగా తుడుం రాజు, సంయుక్త కార్యదర్శులుగా మోటంరవి, ఉప్పునర్సయ్య, ప్రచార కార్యదర్శిగా బంక ప్రవీణ్, కోశాధికారిగా జక్కుల కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా బలిజ వేణు, జక్కుల శ్రీనివాస్, జక్కుల సురేష్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు చల్లారాజిరెడ్డి, అధ్యక్షులు కోడిమల రాజేందర్ మాట్లాడుతూ, వర్కింగ్ జర్నలిస్టుల హక్కుల సాధన కమిటీ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు వెల్లడించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ నీ శాయంపేట సర్పంచ్ ఉమా-రవిపాల్, మైలారం సర్పంచ్ నూనె దివ్య- తిరుపతి, పత్తిపాక ఉప సర్పంచ్ తుడుం రాజు సత్కరించారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ సీపీఎం కూటమికి మద్దతు ఇవ్వాలి

మహబూబాబాద్ శాసన సభ్యులు భుక్య మురళి నాయక్



**మహబూబాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 04(జనం సాక్షి):** మహబూబాబాద్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలంటే కాంగ్రెస్?సీపీఎం కూటమి అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్య మురళీ నాయక్ అన్నారు. బుధవారం స్థానిక ఆర్తి గార్డెన్లో బానోత్ సీతారాం నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సీపీఎం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో పేదలకు సన్నబియ్యం పంపిణీ, కళ్యాణ లక్ష్మి?షాది ముబారక్, ఇందిరమ్మ ఇండ్ల వంటి పథకాల ద్వారా లక్షలాది కుటుంబాలకు లబ్ది చేకూరిందన్నారు. గత మున్సిపాలిటీలో కాంగ్రెస్ చైర్మన్, సీపీఎం వైస్ చైర్మన్గా కలిసి పనిచేసి పట్టణ అభివృద్ధికి కృషి చేసిన అనుభవం ఉందని గుర్తు చేశారు. మున్సిపాలిటీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రజలు ఆలోచించి కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. వీరయ్య మాట్లాడుతూ మున్సిపాలిటీలో కాంగ్రెస్?సీపీఎం కూటమి అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేసి అన్ని వార్డుల్లో విజయం సాధించాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో రాష్ట్రాల మధ్య వివక్ష చూపుతోందని, కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ఇస్తూ పేదలు, రైతులు, కార్మికులను విస్మరిస్తున్నారని ఆరోపించారు. 74వ రాజ్యాంగ సవరణ ప్రకారం మున్సిపాలిటీలకు అప్పగించిన బాధ్యతలకు తగిన నిధులు ఇవ్వడంలో కేంద్రం నిర్లక్ష్యం వహిస్తోందని, రాష్ట్రానికి రావాల్సిన వాటా దక్కే వరకు కాంగ్రెస్, వామపక్షాలు కలిసి పోరాడాలని కోరారు. మానుకోట మున్సిపాలిటీ భవిష్యత్తు ఈ ఎన్నికలపై ఆధారపడి ఉందని, ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఎం కౌన్సిలర్లు అవసరమన్నారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళీ నాయక్, మాజీ డీసీసీ అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, ఆకుల రాజు, గునగంటి రాజన్న, శెట్టి వెంకన్న, కుంట ఉపేందర్, సమ్మెట రాజమౌళి, దుడ్డేల రామ్మూర్తి, రావుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికలలో బారాసకే మా మద్దతు

## డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు డా. వివేక్



**మహబూబాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 04 (జనం సాక్షి):** మహబూబాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ మహబూబాబాద్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ టీమ్ తరపున బా రా స పార్టీకి మద్దతు ప్రకటించారు. మహబూబాబాద్ జిల్లాలో విద్యా రంగం, యువత సమస్యలు, ప్రజా సమస్యలు, మున్సిపల్ పరిధిలో అభివృద్ధి అంశాలపై డాక్టర్ వివేక్ విస్తృతంగా వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి, హాస్టళ్లలో వసతులు మెరుగుపర్చాలి అని డిమాండ్ చేశారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం, ప్రజారోగ్యం వంటి సమస్యలను ప్రస్తావించారు. ప్రజా సమస్యలపై స్పందించే నాయకత్వం అవసరమని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసే అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు మాలోత్ శాంతికుమార్, గుగులోత్ సూర్యప్రకాష్, శీకాంత్, దిలీప్, జిల్లా అధ్యక్షుడు బానోత్ దేవేందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# వీబీ జీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలి

**కడెం: ఫిబ్రవరి 4(జనం సాక్షి)**చారిత్రాత్మక పథకం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ని పేరుని మార్చిపునరుద్ధరణ పేరుతో కేంద్ర ప్రభుత్వం వీబీ రామ్ జీ పేరు ని మార్చాలని ప్రయత్నించడం అత్యంత దురదృష్టకరమని, మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా చట్టం ఆత్మనే దెబ్బతీయాలని చూస్తున్నారని వి బిజి రాం జి అనే కొత్త పేరును తక్షణమే రద్దు చేసి, ఉపాధి హామీ చట్టాన్ని పాత పేరుతోనే, పాత విధానంలోనే కొనసాగించాలి అని మండల కేంద్రంలో బుధవారం రోజున కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో కడెం మండలం లోని చిట్యాల, ధర్మాజీ పేట్, కొత్త ధర్మాజీ పేట్, చిన్న బెల్లాల్, పెద్ద బెల్లాల్ గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల వద్దకి వెళ్లి గ్రామ పంచాయతీ తీర్మాన పత్రం తో హాజరైన నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ... "ఉపాధి హామీ పథకం లేకపోతే గ్రామీణ పేదల జీవితం చీకట్లోకి వెళ్లిపోతుందని అన్నారు. ఈ పథకం కాంగ్రెస్ పార్టీకి పేదల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని,కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల పక్షానే నిలిచింది, నిలుస్తుంది"అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగెల భూషణ్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు సతీష్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు జొన్నల చంద్రశేఖర్,బొడ్డు గంగన్న,ఆకుల లచ్చన్న, సర్పంచ్ లు చీమల భీమేష్, ఈదుల తిరుపతి, ఒడ్నాల శిరీష సత్యం, బాలే సుమలత నరేష్, బొంతల లక్ష్మి భూమన్న, ఉప సర్పంచ్ లు యాదగిరి లింబన్న, తక్కళ్ళ రమ్య రవీందర్ మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత సర్పంచ్

**పెద్దవంగర; ఫిబ్రవరి 3 (జనంసాక్షి)** కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని . సర్పంచ్ ముద్దసాని పారిజాతం సురేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రానికి చెందిన పార్ల శీను(50) మృతి చెందారు. ఆరు నెలల క్రితమే కుమారుడు చనిపోగా ఇప్పుడు తండ్రి మరణంతో కుటుంబం రోడ్డున పడ్డుంది దీంతో బాధిత కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ ముద్దసాని పారిజాత,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ పరామర్శించి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని అన్నారు. వారి వెంట ఉపసర్పంచ్ వినోద్, మహిళా అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర , వార్డు సభ్యులు సోమలక్ష్మీ బాబు, సంపత్, యాకయ్య, సీనియర్ నాయకులు శంభయ్య, భాస్కర్, మల్లయ్య, సైదులు తదితరులు ఉన్నారు...



# వట్టివాగు చింతలగట్టు తిరుగువారం జాతరలో భక్తుల సందడి



### తిరుగువారం జాతరలో అధికంగా భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు

**గూడూరు,ఫిబ్రవరి 04(జనంసాక్షి):** చింతలగట్టు వట్టివాగు జాతర ముగింపు సందర్భంగా నిర్వహించే తిరుగువారం పండుగ బుధవారం గూడూరు మండలంలోని చింతల గట్టుపట్టు వాగు జాతరలో ఘనంగా నిర్వహించారు. తిరుగువారం పండుగ వన ప్రవేశం జాతర జరిగిన తరువాత మళ్ళీ వచ్చే బుధవారం తిరుగువారు పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా అమ్మవార్లను గద్దలపై నుండి తిరిగి వనానికి(అడవికి) పంపే వన ప్రవేశం లేదా తిరుగు ప్రయాణం ఆదివాసి పూజారు నిర్వహించే ప్రత్యేక పూజలు మరియు గద్దెలను శుభ్రం చేశారు. వన ప్రవేశం తిరుగు ప్రయాణం నాలుగు రోజులు మహాజాతర ముగిసిన తర్వాత సమ్మక్క సారలమ్మ దేవతలు గద్దెల నుండి ఆదివాసి సంప్రదాయ పద్ధతిలో అడవికి తిరిగి పంపిస్తారు. గుడిమెలిగే పండుగ నుండి జాతర జరిగే వేడుకల్లో భాగంగా గద్దెల వద్ద పూజలు చేసి అమ్మవార్లు వనానికి చేరుకున్నాక ఈ తిరుగు వారం పండుగ ఆదివాసి పూజారులు దారం సిద్దు,జాతర కమిటీ అధ్యక్షులు కారం లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఆదివాసి పూజారులు సాంప్రదాయ పద్ధతిలో గద్దెలని శుభ్రం చేసి సమ్మక్క,సారలమ్మ పగిడిద్దరాజు,గోవిందరాజులకు, ప్రత్యేక పూజలు నిర్వహించి,డప్పు వాయిద్యాలతో తల్లులను సంప్రదాయ పద్ధతిలో వన ప్రవేశానికి పూజలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో జాతరలో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు వారి బోనాలతో తల్లులకు నైవేద్యం సమర్పించడం జరిగినది. గూడూరు మండలంలోని 41 గ్రామపంచాయతీలోని భక్తులే కాకుండా వివిధ మండలాల నుండి పెద్ద ఎత్తున భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

# పాఠశాలను తనిఖీ చేసిన ప్యానల్ ఇన్స్పెక్షన్ బృందం



**నల్లబెల్లి, ఫిబ్రవరి 04 (జనం సాక్షి):** మండలంలోని బొల్లోని పల్లి ప్రాథమికోన్నత పాఠశాలను ప్యానల్ ఇన్స్పెక్షన్ బృందం బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ గుండు రవి మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై ప్యానల్ ఇన్ఫెక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. వరంగల్ జిల్లాలోని ప్రాథమిక, ప్రాథమికున్నత, ఉన్నత పాఠశాలలను తనిఖీ చేయడం కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారన్నారు. ఉదయం ప్రార్థన సమయం నుండి సాయంత్రం వరకు పాఠశాలలను తనిఖీ చేస్తారని వివరించారు. పరిసరాల పరిశుభ్రత, టాయిలెట్ల నిర్వహణ, క్రీడలు, లైబ్రరీ నిర్వహణ, ఉపాధ్యాయుల డైరీ, లెసన్స్ ప్లాన్, మధ్యాహ్న భోజనం, ఉపాధ్యాయుల హాజరు లాంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. బొల్లోనిపల్లి ప్రాథమికొన్నత పాఠశాలలో చేపట్టిన తనిఖీల్లో అన్ని అంశాలను పరిశీలించి సంతృప్తినే వ్యక్తం చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రాథమికున్నత స్థాయి పరిశీలన బృందం సభ్యులు కట్కూరి నరసింహులు, మెరుగు రఘుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, ఉపాధ్యాయులు మంజుల, సి ఆర్ పి లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.

# విద్యా రంగానికి కేంద్ర బడ్జెట్ అందని ద్రాక్షలా ఉంది

### విద్యను కార్పొరేటీకరణ చేసేందుకు కుట్రలు

### ఏఐఎఫ్ డిఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు జన్ను రమేష్



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 4 ( జనం సాక్షి):** కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ విద్యారంగానికి అందరి ద్రాక్షలా ఉందని ఏఐఎఫ్ డిఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు జన్ను రమేష్ అన్నారు. బుధవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన 2026 - 27 కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి నిరాశ మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం 1,39,289 కోట్లు కేంద్ర బడ్జెట్లో 2.6 శాతం మాత్రమే కేటాయించడం సిగ్గుచేటని అన్నారు. జిడిపిలో ఆరు శాతం ఖర్చు చేయాలనే లక్ష్యానికి చాలా దూరంగా ఈ బడ్జెట్ ఉందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలు పేద కుటుంబాల పిల్లలకు విద్య అందుబాటులో లేకుండా కార్పొరేటీకరణ చేయడమే ప్రధాన లక్ష్యంగా ఈ బడ్జెట్ ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విధంగా విద్య పేద, మధ్యతరగతి వర్గాల వారికి విద్య అందరిని ద్రాక్షగా మిగులుతుందని అన్నారు. ఒకవైపు పాఠశాలల మూసివేత, ఉపాధ్యాయుల కొరత సౌకర్యాల లేమి ఉండగా వాటిని తీర్చే ఉద్దేశం బీజేపీ ప్రభుత్వానికి లేదని అన్నారు.( పభుత్వ యూనివర్సిటీల పరిస్థితి దారుణంగా ఉన్నాయని కనీస సౌకర్యాలు కరువయ్యాయని అన్నారు. నిరుద్యోగ వ్యవస్థ దేశంలో పెరిగిపోయిందని నూతన జాతీయ విద్యా విధానం - 2020 అమలు చేస్తామని చెప్పి కేంద్ర ప్రభుత్వం దానికి అవసరమైన ఆర్థిక వనరులు కేటాయించకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఈ బడ్జెట్ అంతా కూడా విద్యను కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ చేయడంలో భాగంగానే కుట్రలు పన్నుతు న్నారని అన్నారు.కాబట్టి తక్ష ణమే విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# అవినీతిరహిత పాలనకై యువతను ఆదరించాలి

### జనసేనపార్టీ ఇంచార్జ్ గాదె పృథ్వీ



**స్టేషన్ ఘన్పూర్, ఫిబ్రవరి 04 ( జనం సాక్షి ) :**మున్సిపల్ ఎన్నికల్లో యువతను ప్రోత్సహించి ఆదరించాలని జనసేనపార్టీ నియోజకవర్గ ఇంచా ర్జ్ గాదె పృథ్వీ అన్నారు. అవినీతి రహిత పాలన జరగాల ంటే జనసేన అభ్యర్థులను గెలిపించాల ని కోరారు.మున్సిపాలిటీలో పోటీలో ఉన్న పార్టీ అభ్యర్థులకు మద్దతుగా చేసిన బైక్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. అనంతరం పార్టీ అభ్యర్థు లు పోటీ చేస్తున్న వార్డుల్లో జనసైనికులతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ జీరో బడ్జెట్ పాలిటిక్స్ విధానంతో యువతరాజకీయల్లో కీలకపాత్ర పోషిం చాలన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో బరిలో ఉన్న16వ, 18వ వార్డు అభ్యర్థు లను గెలిపించాలని కొరారు.రాజకీయ ప్రక్షాళన యువతతోనే సాధ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో జనసేనపార్టీ జిల్లా నాయకులు డాక్టర్ గోళ్ళ రాజేంద్రప్రసాద్, గడ్డం రాకేష్, శేషాద్రి సందీ ప్,మెడిద ప్రశాంత్, కొల్లూరి అనుదీప్, అభిలాష్, మహమ్మద్ రజాక్, మహమ్మద్ ఫరీద్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఎదగాలి

### ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**ముధోల్, ఫిబ్రవరి 04 (జనం సాక్షి)** మహిళలు ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాల్లో ముందుండాలని ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు.భైంసా మండలంలోని కుంసర గ్రామంలో బుధవారం మహిళా సమాఖ్య సంఘ భవన నిర్మాణానికి ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ ద్వారా మంజూరైన రూ.10 లక్షల నిధులతో భూమి పూజ ఆయన భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, విద్యా రంగం మరియు మహిళా సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.అలాగే కుంసర గ్రామం నుండి భైంసాకు వెళ్లే రోడ్డు మరియు బ్రిడ్జి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని, గ్రామంలో పెండింగ్‌లో ఉన్న ఆలయాల పనులు అభివృద్ధి చేపడతానని, గ్రామంలోని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలు స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసుకోవాలి


### అమీనాబాద్ గ్రామ సర్పంచ్ ధార రంజిత్



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 4 ( జనం సాక్షి):** మహిళలు గ్రామాలలో స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని అమీనాబాద్ గ్రామ సర్పంచ్ ధార రంజిత్ అన్నారు. మండలంలోని అమీనాబాద్ గ్రామంలో స్వయం సహాయక సంఘాలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలు వ్యవసాయంలో మరింత రాణించడానికి స్వయం సహాయక సంఘాలతో కలిసి మహిళా రైతు సంఘాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సమూహ సాగు విధానం, పరస్పర సహకారం, ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా పొందడంలో కలిగే లాభాలను వివరించారు. ఈ సమావేశంలో పియు మేనేజర్ అరవింద్, ఫీల్డ్ ఫెసిలిటేటర్ జాటోతు ప్రియాంక, గ్రామంలోని మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వ్యక్తిని గౌరవిస్తా

### సర్పంచ్ అల్వాల నర్సింగరావు ప్రతిజ్ఞ



**బచ్చన్నపేట జనవరి 4 ( జనం సాక్షి):** ప్రతి ఒక్కరితో ప్రేమ అనురాగాలతో కలిసివుండి ప్రతి ఒక్కరిని గౌరవిస్తానని బచ్చన్నపేట గ్రామ సర్పంచ్ అల్వాల నరసింగరావ్ అన్నారు.బుధవారం తెలంగాణ సామా జిక న్యాయ దినోత్సవం సందర్భంగా మాట్లా డుతూ వివక్ష లేకుండా ప్రతి వ్యక్తిని గౌరవిస్తానని నేను అందరికీ సమానత్వం, న్యాయం మరియు గౌరవం కోసం నిలబడతాను మరియు ఏ రూపంలోనైనా అన్యాయాన్ని ఎప్పుడూ సమర్థించను.నేను అందరినీ దయ మరియు సానుభూతితో చూస్తాను మరియు వెనుకబడిన వారి కోసం నా గళాన్ని వినిపిస్తానని సమ్మిళిత సమాజాన్ని నిర్మించడానికి నేను విద్య మరియు బాధ్యతాయుతమైన పౌరసత్వాన్ని విలువైనది గా భావిస్తానని మన రాజ్యాంగ సూత్రాలను సమర్థిస్తా నని మరియు న్యాయమైన, సామరస్యపూర్వ కమైన మరియు సాధికారత కలిగిన తెలంగాణ మరియు భారతదేశం కోసం కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నానని అన్నారు

# వంటింటి దినుసులతో మోకాళ్ళ నొప్పులు మటుమాయం..డా,,ఉమేష్ గుప్తా

**నిర్మల్ రూరల్, ఫిబ్రవరి04,(జనంసాక్షి)** వంటింటి దినుసులతో మోకాళ్ళ నొప్పులు తగ్గించుకోవచ్చని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డా,,ఉమేష్ గుప్తా అన్నారు. బుధవారం కడ్తాల్ గ్రామ పంచాయతీలో మోకాళ్ల నొప్పుల పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఎలాంటి ఆపరేషన్ లేకుండా న్యూరోథెరపీ ద్వారా మోకాళ్ల నొప్పులు నయం చేయవచ్చని అన్నారు. జీవన శైలిలో ఆరోగ్యానికి సంబంధించిన ముడిసరుకులు వంటింట్లోనే ఉంటాయని, అల్లం,వెల్లుల్లి, జీలకర్ర, మిరియాలు, తదితర నిత్యావసర వస్తువులు వాడడంవల్ల ఆరోగ్యంగా ఉండడమే కాకుండా మోకాళ్ల నొప్పులు సైతందరిచేరవని అన్నారు .ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుర్రం రాము,ఉపసర్పంచ్అక్షయ,గ్రామస్తులు,వృద్ధులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలి



**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 04 (జనంసాక్షి):** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పెద్ద కోరుపోలు శివాలయంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా జరిగే శివ పార్వతుల కళ్యాణానికి సంబంధించిన గోడపత్రికను బుధవారం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త రామానుజన్ జగదీశ్వర్ స్వామి గ్రామ సర్పంచ్ రేణుక శ్రీనివాస్ ఉపసర్పంచ్ మమత రాజమహేందర్ అర్చకులు బిక్షమాచార్యులు పోరాండ్ల రామచందర్ దయ్యాల వెంకన్న గంట అజయ్ మాట్టే మానస దెయ్యాల చిన్న హైమా బాదావత కాంతి మరియు మట్టె కీర్తన శ్రీను, నర్సింగోజు వెంకటేశ్వర్లు జంపాల లక్ష్మణ్ పాల్గొన్నరు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మాట్లాడుతూ శివ పార్వతుల కళ్యాణం, లోక కల్యాణమని ఈ కళ్యాణంలో అందరూ పాల్గొనాలని కొరినారుసర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలనీ , భగవంతుని ఆశీర్వాదాలు అందరిపై ఉండాలని కోరారు.

## సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభించిన

### సర్పంచ్ హసీనా భానో.ఐ



**మహదేవపూర్ ఫిబ్రవరి 4 (జనంసాక్షి):** మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను జెడ్పీ హైస్కూల్ బాలుర పాఠశాల క్రీడా ప్రాంగణంలో మహదేవపూర్ స్థానిక సర్పంచ్ హసీనాభానో అక్బర్ ఖాన్. తాసిల్దార్ రామారావు. మండల పరిషత్ సూపరిండెంట్ శ్రీధర్ బాబు. ఎంపీ ఓ తోకలసి ప్రారంభించారు. మండల స్థాయి విభాగంలో కో కో వాలీబాల్ కబడ్డీ అథ్లెంటిక్స్ క్రీడలు నిర్వహించారు. క్రీడ ఆటల పోటీలు పిఈటిల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ హసీనా భానో తాసిల్దార్ రామారావు. మాట్లాడు తూ. క్రీడా పోటీల్లో విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం ద్వారా శరీరక మానసిక ఉత్సాహాన్ని పెంపొందించడం కోసం శరీరక వ్యాయామానికి క్రీడాలు ఎంతో గ్రామీణ ప్రాంత క్రీడాకారులు సీఎం కప్ పోటీల్లో పాల్గొనడానికి దోహద పడుతుందని అన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ రామారావు . సూపరిం డెంట్ శ్రీధర్ బాబు. స్థానిక సర్పంచ్. హసీనా భానో ఉప సర్పంచ్ శ్రీజ. వార్డు సభ్యులు గడ్డం స్వామి నహీముద్దీన్ అస్రార్ . శేఖర్ రాములు. పాఠశాల పిఈ టిలు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.
ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి...

## అక్కల్ చెడ గ్రామ పంచాయతీ కార్యదర్శి తిప్పని చేరాలు

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 4 (జనంసాక్షి):** ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని అక్కల్ చెడ గ్రామ పంచాయతీ కార్యదర్శి తిప్పని చేరాలు అన్నారు. బుధవారం అక్కల్ చెడ గ్రామంలో ఉపాధి హామీ పనులపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి హామీ పనుల కింద మూడు పంట కాలువల పనులను చేపట్టవలసి ఉందన్నారు. గ్రామంలోని కూలీలు ఉపాధి హామీ పనులకు రావాలని కోరారు. అంతేకాక ఈ వేసవిలో ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనులను సద్విని తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్, గ్రామ కారోబార్ కరెడ్ల రాజు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# అభ్యాస స్కూల్‌కి అవార్డుల పంట

**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 04 (జనంసాక్షి):** మంగళ వారం రోజున హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియంలో జరిగిన సుచరిండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి తెలంగాణ లో వరంగల్ జిల్లా శంభు నిపేట గణేష్ నగర్ లో నిర్వహిస్తున్న అభ్యాస స్కూల్ బెస్ట్ స్కూల్ అవార్డ్ కి ఎంపికైంది అలాగే బెస్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ గా మిస్టర్ మీర్జా అఖిల్ ఉల్లా బెగ్ ఎంపికయ్యారు. సర్ సి వి రామన్ యంగ్ జీనియస్ అవార్డ్స్ పేరుతో రవీంద్ర భారతి ఆడిటోరియం లో మీర్జా అఖిల్ ఉల్లా బెగ్ ని అవార్డ్స్ తో సత్కరించి సన్మానించడం జరిగింది అదే విధంగా వారు నిర్వహించిన ఒలింపియాడ్ ఎగ్జామ్ లో తెలంగాణ రాష్ట్ర స్థాయిలో అభ్యాస స్కూల్ స్టూడెంట్ హిబాఇరామ్ 7 క్లాస్ 3వ ర్యాంక్ లో సెలెక్ట్ అయినారు అలాగే ఉమ్మడి వరంగల్ జిల్లా లెవెల్ లో అఫ్సాన్ పీర్ దౌషి 5 క్లాస్ సెకండ్ లెవెల్ లో సెలెక్ట్ అయినారు ఈ అవార్డ్స్ సుచరిండియా నిర్వాహకుల చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఇంతటి ప్రతిష్టాత్మక అవార్డ్స్ అందుకున్న ప్రిన్సిపాల్ సార్ మీర్జా అఖిల్ ఉల్లా బెగ్ ని పాఠశాల కరస్పాండెంట్ మీర్జా నసీరుల్ల బెగ్ గారు అభినం దించారు అలాగే ఒలింపియాడ్ ఎగ్జామ్‌లో అవార్డ్స్ సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ అవార్డ్స్ రావడానికి నా ఒక్కరి కృషి కాదు ఇది అభ్యాస స్కూల్ ఫ్యామిలీ చేసిన కృషికి నిదర్శనం ఇది ఒక టీమ్ వర్క్ ద్వారానే సాధ్యమని తెలుపుతూ ఉపాధ్యాయుల ందరిని మీర్జా అఖిల్ ఉల్లా బెగ్ కొనియాడారు ఒలింపియాడ్ కి ఎంపిక కావడానికి విద్యార్థులను తీర్చి దిద్దిన టీచర్స్‌ని అభినందించారు. ఇంతటి ప్రతిష్టాత్మక అవార్డ్స్ అందుకున్న ప్రిన్సిపాల్ ని విద్యార్థులను స్కూల్ ఉపాధ్యాయ బృందం శుభాకాంక్షలు



తెలుపుతూ ఆనందాన్ని వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో మండల శిరీష రెహమత్ మేడం కోల రాము ప్రియాంక భారతి ప్రణయ్ పాల్గొన్నారు.

## గ్రామాలలో ఉపాధి హామీ పనులు చేపట్టాలి

### చెన్నారావుపేట ఎంపీడీవో వెంకట శివానంద్



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 4 (జనంసాక్షి):** గ్రామాలలో ఉపాధి హామీ పనులను వెంటనే చేపట్టాలని చెన్నారావుపేట ఎంపీడీవో వెంకట శివానంద్ అన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను వెంటనే చేపట్టాలన్నారు. అంతేకాక కూలీల సంఖ్యను పెంచి వారికి పనులను కల్పించాలన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ నర్సరీలలో పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. అదేవిధంగా గ్రామాలలో గ్రామ సర్పంచ్ల అధ్యక్షతన జీవవైవిధ్య కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యం చేయవద్దని నిర్లక్ష్యం చేసినట్లయితే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో జీవవైవిధ్య కమిటీ జిల్లా కోఆర్డినేటర్ లక్ష్మి, ఉపాధి హామీ ఏపీఓ అరుణ, ఈసీ సిరిమల్ల కిషోర్ కుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ



**భైంసా పిబ్రవరి 04 (జనంసాక్షి):** భైంసా మండలంలోని కుంసర గ్రామంలో మహిళా సమాఖ్య సంఘ భవన నిర్మాణానికి ఎంజీఎన్ ఆర్ ఇ జి ఎస్ ద్వారా మంజూరైన రూ. 10 లక్షల నిధులతో బుదువారం ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ భూమి పూజ చేసి, పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, విద్యా రంగం మహిళా సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. అలాగే కుంసర గ్రామం నుండి భైంసాకు వెళ్లే రోడ్డు బ్రిడ్జి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని, గ్రామంలో పెండింగ్‌లో ఉన్న ఆలయాల పనులు అభివృద్ధి చేపడతానని, గ్రామంలోని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బెల్లం ముద్దులతో ఎమ్మెల్యే తులాభారం



**భైంసా పిబ్రవరి 04 (జనంసాక్షి) :** ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన మల్లన్న జాతరకు ముఖ్య అతిథిగా ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన భక్తిశ్రద్ధలతో మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి బెల్లం ముద్దులతో తులాభారం నిర్వహించారు. అనంతరం జాతరలో భాగంగా నిర్వహించిన కుస్తీ పోటీలని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి



**పెంచికల్ పేట్, ఫిబ్రవరి, 4(జనంసాక్షి):** భూమి ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఏఈఓ గౌసియా అన్నారు. మండలంలోని దరోగ పల్లి గ్రామంలో బుధవారం ఫార్మర్ రిజిస్ట్రేషన్ పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకం పీఎం కిసాన్ సహాయం పొందాలంటే తప్పనిసరిగా, ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ పథకాలను పొందాలన్నా పంటలను కొనుగోలు అమ్మకాలు చేపట్టాలన్న ఈ రిజిస్ట్రేషన్ నెంబర్ అవసరమని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలతోపాటు చెడ్వాయి క్లస్టర్ రైతులు రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాల కోసం రైతు వేదికలోని వ్యవసాయ అధికారులను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరీష్ , రైతులు పాల్గొన్నారు.

## పోలీసు అధికారులకు గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సన్మానం



**బాసర, ఫిబ్రవరి 04 (జనంసాక్షి):** నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి క్షేత్రంలో విధులు నిర్వహిస్తున్న ఎస్ హెచ్ ఓ సిఐ కిరణ్, ఎస్ఐ నవనీత్ రెడ్డి, పోలీసు అధికారులను బాసర గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు నూకం లింగారం మాట్లాడుతూ ఇటీవలే వసంత పంచమి పురస్కరించుకొని అమ్మవారి క్షేత్రంలో వచ్చిన భక్తులకు గ్రామస్తులకు ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులకు ఇబ్బంది కలగకుండా ప్రశాంత వాతావరణంలో వసంత శోభ విజయవంతంగా జరిగింది అని అందుకు మా గ్రామ అభివృద్ధి కమిటీ తరపునుంచి సన్మానించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఓంకార దేశాయ్, గణేష్, దావు రాజు, జాదవ్ సంజు పటేల్, అల్లం అనిల్ తదితరులున్నారు.

## జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని



**కడెం ఫిబ్రవరి 4 (జనంసాక్షి):** కడెం మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయానికి చెందిన ఎస్. బ్లెస్సినా ,(ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం) విద్యార్థిని జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపిక అయింది. అయితే గత నెల వికారాబాద్ ఎస్టి మార్ఫ్డ హైస్కూల్లో జరిగిన రాష్ట్ర స్థాయి సీనియర్ బాలికల విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి కి ఎంపిక అయినందుకు విద్యార్థిని ప్రిన్సిపాల్ శకుంతల, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ నెల 7,8,9 తేదీ లలో తిరుపతి లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు ప్రిన్సిపాల్ శకుంతల, పి.టి సునీత, వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి. బుధవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. బ్లెస్సిన జాతీయస్థాయి పోటీలలో విజయం సాధించాలని ప్రిన్సిపాల్ శకుంతల ఆకాంక్షించారు.

## మున్సిపల్ ఎన్నికల రెండవ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి (జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జనరల్ అబ్జర్వర్ కిల్లు శివకుమార్ నాయుడు సమక్షంలో పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియను కలెక్టర్ చాంబర్‌లో నిర్వహించారు. బుధవారం నాడు రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా అనుసరిస్తూ ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టగా, కలెక్టర్, జనరల్ అబ్జర్వర్‌లు దానిని నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ విధులు నిర్వర్తించేందుకు రెండవ ర్యాండమైజేషన్ ద్వారా మొత్తం 80 మంది ప్రిసైడింగ్ అధికారులు, 80 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, 240 మంది ఇతర పోలింగ్ అధికారులను కేటాయించారు. పోలింగ్ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, డిబిసిడిఓ పుష్పలత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## గౌడ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**నడికూడ, ఫిబ్రవరి 4 (జనంసాక్షి):** గౌడ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పోశాల సురేష్ గౌడ్, జిల్లా ఇంచార్జ్ తాళ్లపెల్లి హరికృష్ణ గౌడ్, మండల అధ్యక్షులు పోశాల అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం రోజున వరికోల్ గ్రామంలో ఎల్లమ్మ పండగ పురస్కరించుకొని నూతన గౌడ్ సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం పెద్దలు పోశాల సమ్మయ్య గౌడ్, గ్రామ అధ్యక్షులు పోశాల రమేష్ గౌడ్, గ్రామ ఎల్లమ్మ టెంపుల్ అధ్యక్షులు పోశాల అశోక్ గౌడ్, ఉపాధ్యక్షులుతాళ్లపెల్లి రాజు గౌడ్ ,గ్రామ కమిటీ మెంబెర్స్ ఒల్లలా మల్లయ్య గౌడ్, పోశాల రాజు గౌడ్, తాళ్లపెల్లి రఘుపతి గౌడ్, తాళ్లపెల్లి సాధానందం గౌడ్, ఓల్లాల కిరణ్ గౌడ్, పోశాల సంపత్ గౌడ్ ,నూతన గౌడ సంఘం అధ్యక్షులు ఉడుతల బాలకృష్ణ గౌడ్ ముఖ్య అతిథి గా హాజరయ్యారు. రాష్ట్ర కమిటీ మెంబెర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆనంద్ గౌడ్, రమేష్ గౌడ్, పాల్గొన్నారు.

## భూసార పరీక్షలు చేయించాలి



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 4, (జనంసాక్షి):** రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం జగిత్యాల వ్యవసాయ కళాశాల విద్యార్థులు సూచించారు. బుధవారం బెల్లంపల్లి మండలంలోని కన్నాల రైతువేదికలో, బుదాఖుర్దు గ్రామాల్లో కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి పర్యవేక్షణలో రైతులకు ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సుల్లో పాల్గొని మాట్లాడారు. రైతులకు మట్టి పరీక్షల ప్రాముఖ్యతపై అవగాహనా కల్పించారు. మట్టి పరీక్షల ఆధారంగా సాగు చేయడం ద్వారా పంటలకు అవసరమైన పోషకాలు సమతుల్యంగా అందుతాయని తెలిపారు. అవసరానికి మించిన ఎరువుల వినియోగాన్ని తగ్గించడంతో పాటు, నేల సారాన్ని కాపాడుకోవచ్చని వారు చెప్పారు. మట్టి పరీక్షల నివేదిక ప్రకారం ఎరువుల వినియోగం చేయడం వల్ల దిగుబడులు పెరిగి, సాగు ఖర్చులు తగ్గుతాయని రైతులకు సూచించారు. రైతుల పొలాల్లో మట్టి నమూనాలు సేకరించే సరైన విధానం, నమూనాలను ఎక్కడికి పంపాలి, నివేదిక ఎలా చదవాలి అనే అంశాలపై ప్రత్యక్షంగా ప్రదర్శించారు. మట్టి పరీక్షల ద్వారా నత్రజని, భాస్వరం, పొటాష్ వంటి ప్రధాన పోషకాలు మాత్రమే కాకుండా సూక్ష్మ పోషకాల లోపాలు కూడా తెలుసుకోవచ్చని వివరించారు. ఈ సందర్భంగా రైతులు తమ అనుభవాలను పంచుకుంటూ, గతంలో ఎరువుల వినియోగంలో జరిగిన తప్పులను గుర్తించారు. ఇకపై మట్టి పరీక్షల ఆధారంగా పంటల సాగు చేపడతామని రైతులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో శాస్త్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని రైతులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆర్ఏడబ్ల్యూఈపి విద్యార్థులు ఖాత జయంత్, ఎర్మల్ రాజేశ్వర్, గజ్జెల క్రిష్ణ హరి, ఘనశ్యామ్ బఘర్, హన్స్ రాజ్గామ, రైతులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ సీడ్స్ పెస్టిసైడ్స్ రాష్ట్ర అధ్యక్షుడు నాగూర్లకు సన్మానం



**ఆత్మకూర్, ఫిబ్రవరి 4 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ పెస్టిసైడ్స్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన నాగుర్ల వెంకటే శ్వర్లు నూ మర్యాదపూర్వకంగా కలిసిన ఘనంగా సన్మానించిన ఆత్మ కూరు మండల ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ సీడ్స్ అసోసియేషన్ అధ్యక్షులు నర్మేటి రవితేజ, కోశాధికారి వెల్ద రాజు, మాజీ మండల అధ్యక్షులు అర్షం కుమారస్వామి, సభ్యులు రేవూరి దేవేందర్ రెడ్డి, ముద్దం మల్లికార్జున్, పోతరాజు రాము, కౌడగాని ప్రసాద్, కంచె రవీందర్ తదితరులు అందరు కలిసి ఘనంగా సన్మానించారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

### గూడూరు మేజర్ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్



**గూడూరు,ఫిబ్రవరి04(జనంసాక్షి):** ఇటీవల గూడూరు గ్రామ పంచాయతీకి చెందిన బొంత రాములు,బేతం నర్సయ్య మృతి చెందాగా బుధవారం గూడూరు మేజర్ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలసి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి,ఘన నివాళులు అర్పించి, వారి ఆత్మకు శాంతి కలగాలని వేడుకొన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్క కుటుంబానికి 50కేజీల బియ్యం చొప్పున, రెండు కుటుంబాలకు కలిపి కింటా బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి,ఉప సర్పంచ్ చంటి స్వామి,ఎండీ రసూల్,వార్డు సభ్యులు గోనే శిరీష శోభన్ బాబు,పత్తేమ్ వెంకన్న, నాయకులు మండల శ్రీను,సూర గంగయ్య,నాగరాజు,ఊట్ల రాజేష్,ఎండీ షాజహాన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరి గ్రామాలను సందర్శించిన అధికారులు



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 4, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలంలోని పాటి, భోగంపల్లి గిరిజన గ్రామాలను బుధవారం డీఆర్డీఓ కిషన్ సందర్శించారు. సోమవారం ఆయా గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేయడంతో స్పందించిన అధికారులు గిరిజన గ్రామాలను సందర్శించారు. గిరిజన గ్రామలైన పాటి, భోగంపల్లి గ్రామాలకు రోడ్డు సౌకర్యం, ఒర్రెల వద్ద కల్వర్టు మంజూరు చేయిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. సీఎం గిరివికాస పథకం కింద మంజూరైన బోర్లకు విద్యుత్ లైన్ ఏర్పాటు చూస్తానని తెలిపారు. ఆయన వెంట ఎంపీడీఓ అబ్దుల్ హై, మన్నెగూడెం సర్పంచ్ బానోత్ మధుకర్, ఏపీవో నరేష్, ఈసీ స్వామి, టెక్నీకల్ అసిస్టెంట్ కళ్యాణ్, ఫీల్డ్ అసిస్టెంట్ కొడిపె చీకటి, గ్రామస్తులు ఉన్నారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ రవి

**శాయంపేట , ఫిబ్రవరి 4 (జనంసాక్షి):** శాయంపేట తహసిల్దార్ కార్యాలయాన్ని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూభారతి, సాదాబైనామా, జాతీయ రహదారులు, మీ సేవా సర్టిఫికెట్స్, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, తదితర రికార్డులను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. అదేవిధంగా మండలానికి సంబంధించి ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ ఎంతవరకు పూర్తయిందని తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ ను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సర్టిఫికెట్స్ త్వరితగతిన జారీ చేయాలని తహసిల్దార్ ను ఆదేశించారు. సర్టిఫికెట్స్ జారీ విషయంలో జాప్యం చేయకూడదని తెలియజేశారు. భూభారతి, సాదా బైనామా, రెవెన్యూ అంశాలపై జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డాక్టర్ కన్నం నారాయణ, ఎంపీడీవో ఫణి చంద్ర, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## మీడియా సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్



**వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి 4 (జనంసాక్షి):** మునిసిపల్ ఎన్నికలను పురస్కరించుకుని వరంగల్ జిల్లా కార్యాలయాల ప్రాంగణంలోని డిపిఆర్ఓ కార్యాలయంలో మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సీ.ఎం.సీ) ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం ప్రారంభించారు. మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎంసిఎంసి విధుల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట మునిసిపల్ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, సకాలంలో ప్రచార ప్రకటనలకు సంబంధించిన అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను గమనిస్తూ ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి,డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిపిఆర్ఓ ఆయుబ్ అలీ, ఆర్డీఓ సుమా డిపిఓ కల్పన, డిబిసిడిఓ పుష్పలత, ఆదనపు పీఆర్ ఓ ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.

## ఫిష్ మార్కెట్ పనులను త్వరగా ప్రారంభించాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



**స్టేషన్ ఘన్ పూర్, ఫిబ్రవరి 04 (జనంసాక్షి) :** డివిజన్ కేంద్రంలోని పల్లగుట్ట క్రాస్ రోడ్డులో మత్స్యకారుల కోసం ఏర్పాటు చేసిన ఫిష్ మార్కె ట్ పనులను త్వరగా ప్రారంభించాలని, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రం పల్లగు ట్ట క్రాస్ రోడ్డులో మత్స్యకారులకోసం ఫిష్ మార్కె ట్ ను సుమారుగా నాలుగు సంవత్సరాల క్రితం శంకుస్థాపన చేసి గాలికి వదిలేసారని అన్నారు. మార్గమధ్యలో పల్లగుట్ట క్రాస్ రోడ్డులో మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మునిగేల రమేష్ తోకలిసి మత్స్యకారుల సమస్యలను అడిగితెలు సుకున్నారు. చేపల మార్కెట్ లేక హైవే రోడ్డుపై చేపలు అమ్మడం వలన ప్రమాదాలు జరిగే అవకా శం ఉందని తక్షణమే మార్కెట్ పనులను ప్రారం భించాలని, చేపలకు మద్దతుధర ప్రకటించాలని మార్కెట్ పనులను ప్రారంభించడానికి స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని కోరారు. ఘన్ పూ ర్ రిజర్వాయర్ దగ్గర చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం పెట్టడానికి అవకాశంఉందని చేపలఉత్పత్తి కేంద్రా న్ని ప్రారంభించాలని కోరారు. అనంతరం మత్స్య కారులు జాన్ వెస్లీకి చేపను అందజేశారు. ఈ కార్యక్రమంలో యం వి రమణ, ఉడత రవీందర్, మత్స్యకారులు శాగ రాజు, గోనెల ఉమా, గోనెల స్వప్న, రమా, బూర్ల ఊర్మిళ పాల్గొన్నారు.

## ఘనంగా విఠల్ రుక్మిణి వార్షికోత్సవం

**కౌటాల ఫిబ్రవరి 04 (జనంసాక్షి):** మండలం లో తాటిపల్లి గ్రామ సమీపంలో గల శ్రీ శివ సిద్ధి హనుమాన్ మందిర్ తాటిపల్లి (కుర్తా)ఆలయం విఠల్ రుక్మిణి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపన 3వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం రోజున స్వామి వారికి అభిషేకం,మంగళహారతి తీర్థ ప్రసాదాలు మరియు అన్నదానం మహా ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు.వరద నది మధ్యభాగం లో (కుర్తా) డెల్టా ప్రాంతంలో గల అతిపురాతనమైన శ్రీ శివ సిద్ది హనుమాన్ ఆలయ ప్రాంగణం లో గత సంవత్సరం2023 ఫిబ్రవరి నెలలో 5గురు సాదుసంతుల చేతుల మీదగా ప్రతిష్ఠాపన చేశారు.భక్తుల కోరిక తీర్చుటకు 2వ పండరిపురం గా శ్రీ విఠల్ రుక్మిణి దేవి దర్శనం ఇస్తారని ఆలయ కమిటీ ఛైర్మన్ ఎల్ములే దత్తు పటేల్ అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ బడగే సంతోష్ , మహిళలు గ్రామంలోని భక్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే మున్సిపాలిటీకి నిజమైన అభివృద్ధి

### వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**స్టేషన్ ఘన్ పూర్, (జనంసాక్షి) :** కాంగ్రెస్‌తోనే మున్సిపాలిటీకి నిజమైన అభివృద్ధి అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. స్టేషన్ ఘన పూర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఘనపూర్ మున్సిపాలిటీ శివునిపల్లి పరిధిలోని 2, 3, 4, 5 వార్డుల్లో ఆమె విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలు, వృద్ధులు, చిన్నారుల ను ఆప్యాయంగా పలకరిస్తూ స్థానికులతో మమే కమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ స్టేషన్ ఘన పూర్ సమగ్ర అభివృద్ధే ఏకైక లక్ష్యంగా ముందడు గు వేస్తున్న కడియం కుటుంబానికి మాత్రమే ఓటు అడిగేహక్కు ఉందని అన్నారు.తనతండ్రి కడియం శ్రీహరి కి రాజకీయ జన్మనిచ్చిన ఘనపూర్ సమగ్ర అభివృద్ధి ఆచరణ రూపం దాల్చాలంటే ఘనపూ ర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకివచ్చిన తర్వాత ఎమ్మెల్యే కడియం శ్రీహరి నాయకత్వం లో నియోజ కవర్గంలో సాగునీరు, త్రాగునీరు, రహదారులు, పారిశుధ్యం, విద్య, వైద్య రంగాల్లో గణనీయమైన అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఘనపూర్ మున్సిపాలిటీగా ఏర్పడిన అనంతరం ఇప్పటికే 50 కోట్లతో పట్టణాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని స్పష్టం చేశారు. 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తమ అమూ ల్యమైనఓటును చేయిగుర్తుకు వేసి కాంగ్రెస్ వార్డు అభ్యర్థులను గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ తోనేమున్సిపాలిటీ మరింతఅభివృద్ధి చెందుతుం దని, ఇతర పార్టీలు గెలిస్తే స్వప్రయోజనాల కోసం నిధులను దారి మళ్లించే పరిస్థితి ఏర్పడుతుందని విమర్శించారు. చిల్పూర్ బుగులు వెంకటేశ్వర స్వామి సాక్షిగా ప్రజలను ఓటు బ్యాంకుగా చూడ డం లేదని, ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని అన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్య ర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీ కోరారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియే షన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిద వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, నాయకులు తోట సత్యం, కోతి రాములు, పోశాల కృష్ణమూర్తి, కొంతం శ్రీనివాస్, దశరథ, రాములు, రాజు, వేణు, 2వ వార్డు అభ్యర్థి గుర్రం హరినాథ్, 3వ వార్డు అభ్యర్థి గుర్రం హైమా,4వవార్డు అభ్యర్థి బూర్ల శంకర్, 5వ వార్డు అభ్యర్థి కొంతం రజిత, వార్డు అబ్జర్వర్లు, ఇన్చార్జిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 4, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద బుధవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని, దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా 2012 ఏప్రిల్ 13న ప్రారంబించామన్నారు. దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. నేడు 384వ సారి జనహిత అన్నపూర్ణ శాశ్వత దాత బోగే స్రవంతి - సురేందర్ దంపతుల సహకారంతో యాచకులకు, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా సుమారు 180 మందికి అన్నదానం చేశామన్నారు. ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కోసం మరింత మంది దాతలు ముందుకు రావాలని, సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత బోగే సురేందర్, దాత మిత్రులు నాగేశ్వర్ రావు, సంతోష్, జనహిత సేవా సమితి ఉపాధ్యక్షుడు కందుల రాజన్న, ఎల్లల పోశం, నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన క్రీడాకారుడు పసుల రాజు



**రేగొండ,ఫిబ్రవరి 04( జనంసాక్షి):** రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలలో తన అద్భుతమైన ఆటతీరుతో ఆకట్టుకున్న యువ క్రికెటర్ పసుల రాజు జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికై సత్తా చాటారు. ఇటీవల ముగిసిన రాష్ట్ర స్థాయి టోర్న మెంట్‌లో బ్యాటింగ్,బౌలింగ్‌లో రాణించిన రా జు, సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించి జాతీయ జట్టు లో చోటు దక్కించు కున్నారు. వచ్చే నెలలో కేరళ వేదికగా ఈ ప్రతి ష్టాత్మక జాతీయ క్రికెట్ టోర్న మెంట్ జరగనుంది. ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరపున పసుల రాజు ప్రాతినిధ్యం వహించనున్నారు. మండలంలోని పెద్దంపల్లి గ్రామ వ్యస్తవ్యుడైన రాజు జాతీయ స్థాయికి ఎంపిక వడం పట్ల స్థానిక క్రీడాకారులు, కోచ్‌లు, ప్రజా ప్రతినిధులు కుటుంబ సభ్యు లు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖ రాలను అధిరోహించి, దేశం ఆడాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థుల్లో దాగిన అపార ప్రతిభను వెలికితీయడానికే సీఎం కప్ పోటీలు

### ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**ముధోల్, ఫిబ్రవరి 04 (జనంసాక్షి)** విద్యార్థుల్లో దాగిన అపార ప్రతిభను వెలికితీయడానికే ప్రభుత్వం ప్రతి ప్రతిష్టాత్మకంగా ఈ ఆటల పోటీల కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. నియోజకవర్గంలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలలో గెలుపొందిన ు ముధోల్ మండల కేంద్రంలోని టీజీఎస్డబ్ల్యూఆర్ఎస్ /జెసి /బాలుర క్రీడా ప్రాంగణంలో బుధవారం జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ తదితర వివిధ క్రీడాంశాలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మెడల్స్, షీల్డులు మరియు ప్రశంసా పత్రాలను ఆయన అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో అపారమైన క్రీడా ప్రతిభ దాగి ఉందని యువత క్రీడల వైపు ఆసక్తి చూపితే శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదుగుతారని పేర్కొన్నారు.క్రీడాకారులు తమ ప్రతిభను మరింత మెరుగుపర్చుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వం క్రీడాకారులకు అన్ని విధాలా సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, కోచ్‌లు, క్రీడాకారులు మరియు పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొన్నారు. అనంతరం సంత్ శ్రీ రోహిదాస్ మహారాజ్ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొనీ ఆయన రోహిదాస్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.



# వర్గ రహిత అవకాశ కల్పనతోనే సమాజ అభివృద్ధి సాధ్యం

## కలెక్టర్ రాహుల్ శర్మ



**రేగొండ ఫిబ్రవరి 04( జనం సాక్షి):**సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.బుధవారం రేగొండ మహాత్మా జ్యోతి భా పూలే బాలుర గురుకుల పాఠశాలలో నిర్వహించిన సామాజిక న్యాయ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా బిఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతి బా పూలే చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాలు, మహిళలు, దివ్యాంగులు, వెనుకబడిన తరగతుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు.సామాజిక న్యాయం ద్వారా సమానత్వం, సమాన అవకాశాలు, గౌరవప్రదమైన జీవనం సాధ్యమవు తాయని తెలిపారు. ప్రతి పౌరుడు చట్టపరమైన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. వివక్షకు తావు లేకుండా సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. అనంతరం సామాజిక న్యాయం పాటింపుపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించారు.కార్యక్రమంలో ఆర్డిఓ హరికృష్ణ, సహాయ బిసి సంక్షేమ అధికారి క్రాంతి కిరణ్, తహసీల్దార్ శ్వేతా, ఎంపిడిఓ వెంకటేశ్వర రావు, డిసిఓ స్వప్న, ప్రిన్సిపాల్ అపర్ణ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ 10వ వార్డులో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం



## ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి

**తొర్రూరు, ఫిబ్రవరి 4 (జనం సాక్షి )** తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా 10వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ముద్దసాని సురేష్ గారి గెలుపు కోసం టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు విస్తృతంగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీ విధానాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వివరించి మద్దతు కోరారు.ఇంటింటి ప్రచారం అనంతరం 10వ వార్డులో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ముద్దసాని సురేష్ గారు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవ చేయగల నాయకుడని తెలిపారు. వార్డు అభివృద్ధి కోసం నిత్యం శ్రమించే వ్యక్తిత్వం ఆయనదని పేర్కొన్నారు. పట్టణాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం, త్రాగునీటి సమస్యల పరిష్కారం వంటి అంశాల్లో కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన దృష్టి ఉందని ఆమె వివరించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని, అదే స్ఫూర్తితో మున్సిపాలిటీల అభివృద్ధికీ ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.10వ వార్డులో నిజమైన అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముద్దసాని సురేష్ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, 10వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలనే నినాదంతో నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.. ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆడదూడలు పుట్టే వీర్యాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## ఎల్లాయగూడెం గ్రామ సర్పంచ్ జినుకల కనకమల్లు



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 4 ( జనం సాక్షి):** ఆడదూడలు పుట్టే వీర్యాన్ని పాడి రైతులు తమ పశువులకు సద్వినియోగం చేసుకోవాలని ఎల్లాయగూడెం గ్రామ సర్పంచ్ జినుకల కనకమల్లు, చెన్నారావుపేట పశువైద్యాధికారి జాటోత్ మంజీలాల్ అన్నారు. బుధవారం మండలంలోని ఎల్లాయగూడెం గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ పశుసంవర్ధక శాఖల ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరంను ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడదూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన వీర్యం అందుబాటులో ఉందన్నారు. దీనిని పాడి రైతు సోదరులు తమ పశువులకు ఉపయోగించుకోవాలని కోరారు. మొత్తం 79 పశువులు రాగా 32 ఎదకురాని 29 దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. 11 చూడి నిర్ధారణ 5 గర్భకోశ వ్యాధులకు 2 కృత్రిమ గర్భధారణ చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య శాఖ ఎల్ఎస్ఎ షేక్ రషీద్, గోపాలమిత్ర సూపర్వైజర్ మహమ్మద్ జహంగీర్, గోపాలమిత్రలు రమేష్ లక్ష్మీనారాయణ ప్రసాద్ మధుకర్ భాష బోయిన వెంకటేశ్వర్లు, గ్రామ అధ్యక్షులు భాష బోయిన రమేష్, వార్డు సభ్యులు ఎదురబోయిన భద్రయ్య, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రూపిక శ్రావణ్ కుమార్, మంచోజు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించండి:ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ రూరల్,ఫిబ్రవరి4(జనం సాక్షి)మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని నిర్మల్ శాసన సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.బుధవారం ఆయన మాట్లాడుతూ ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందేనని,గతంలో బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మున్సిపల్ ఎన్నికల్లో గెలిచి అనేక రకాలుగా అవినీతికి పాల్పడిన విషయం అందరికీ తెలిసిందేనని ఆయన ఆరోపించారు .ఇప్పుడు ఆ రెండు పార్టీలు మజ్లిస్ పార్టీతో కలిసి మున్సిపాలిటీలను కైవసం చేసుకోవాలని చూస్తున్నారని ఆయన అన్నారు.నిర్మల్ పట్టణాన్ని అభివృద్ధి చేసే శక్తి కేవలం బిజెపి కే ఉందని,దయచేసి ప్రజలు ఆలోచించి విజ్ఞతతో అన్ని వార్డులలో బీజేపీ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు



## శంకరం తండాలో జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఎన్నిక

### జీవవైవిధ్య యాజమాన్య కమిటీ జిల్లా కోఆర్డినేటర్ లక్ష్మి



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 4 ( జనం సాక్షి):** మండలంలోని శంకరం తండా గ్రామంలో జీవవైవిధ్య యాజమాన్య కమిటీని ఏర్పాటు చేసినట్లు జీవవైవిధ్య కమిటీ జిల్లా కోఆర్డినేటర్ లక్ష్మి తెలిపారు. బుధవారం శంకరం తండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో జీవవైవిధ్య యాజమాన్య కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జీరో వైవిధ్య యాజమాన్య కమిటీ చైర్ పర్సన్ గా భూక్య లావణ్య హనుమ, సభ్య కార్యదర్శిగా పంచాయతీ కార్యదర్శి గద్ద ప్రమీల, సభ్యులుగా భూక్య రజిత, సుమన్, రమేష్, బద్రు, రవిలను నియమించినట్లు ప్రకటించారు. అనంతరం జీవవైవిధ్య యాజమాన్య కమిటీ గ్రామంలో చేపట్టాల్సిన పనుల గురించి కూలంకషంగా వివరించారు.

# విద్యార్థులు జిల్లా స్థాయి ఆటల పోటీలకు ఎంపిక

## ఎంపిడిఓ క్రాంతి కుమార్



**మల్హర్,ఫిబ్రవరి 04(జనం సాక్షి)**మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు సీఎం కప్ 2026 మండల స్థాయి పోటీలు నిర్వహించడం జరిగింది. క్లస్టర్ లెవెల్ పోటీలలో గెలుపొందిన వారితో మండల స్థాయి పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో గెలుపొందిన వారిని జిల్లా స్థాయి పోటీలకు పంపడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ క్రాంతి కుమార్, ఎంఇఓ లక్ష్మణ్ రావు, పి ఇ టి లు, తాడిచర్ల సర్పంచ్ బండి స్వామి,ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్,వార్డు సభ్యులు తిర్రిఅశోక్, క్రీడాకారులు పాల్గొన్నారు

# ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఆదరించండి

## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**భూపాలపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ ను ఆదరించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కోరారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పిల్లలమర్రి శారద నారాయణ, 16వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జ్యోతుల మంజులను గెలిపించాలంటూ భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి బుధవారం ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా నిజాయితీతో, నిబద్ధతతో ఈ ప్రాంత అభివృద్ధి కోసం పని చేశామని,రాబోయే సంవత్సరాల్లో కూడా అవినీతికి తావు లేకుండా పనిచేస్తానని మాట ఇస్తున్నాం అన్నారు. అందుకే మీ అందరి ఆశీర్వాదం అవసరం అని ఆయన అన్నారు.

# మోదీ బీసీల పక్షపాతి అని నిరూపించుకోవాలి



**బోథ్,ఫిబ్రవరి 04(జనంసాక్షి )**మోదీ బీసీల పక్షపాతి అని నిరూపించుకోవాలంటే పార్లమెంట్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశంపై చట్టం చేసి 9 వ షెడ్యూల్లో చేర్చాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి డిమాండ్ చేశారు.బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో మాట్లాడుతూ ఏప్రిల్ 30 2025న కేంద్ర కేబినెట్ జనగణన లోనే కులగణన నిర్వహిస్తామని చెప్పి జనవరి 22న కేవలం జనగణన కోసం నోటిఫికేషన్ విడుదల చేశారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కులగణన జరిపి దేశానికే రోల్ మోడల్ గా నిల్చమని, కులాల వారిగా వాటాలు తేల్చి రాజకీయ రిజర్వేషన్లు కూడా కల్పించామని పేర్కొన్నారు.జనగణలో కేవలం ఎస్సీ ఎస్టీల జనగణ మాత్రమే చేస్తున్నారని అన్ని కులాలు, ఉప కులాల వారిగా నిర్ధారించి బడ్జెట్ కేటాయింపులు, సంక్షేమ ఫలాలు, ప్రత్యేక రాయితిలు కల్పించే అవకాశం ఉంటుందని మేమెంతో మాకంతా నినాదాన్ని తుంగలో తొక్కి దొడ్డి దారిలో రాజ్యాధికారానికి దూరం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అందూర్ గ్రామ సర్పంచ్ పెందూర్ పృథ్వీరాజ్, నక్కలవాడ గ్రామ సర్పంచ్ అడప నవీన్ కుమార్, దన్నూర్ సర్పంచ్ ఎల్మ రోహిణి వినయ్ రెడ్డి, కుచలాపూర్ ఉపసర్పంచ్ సుద్దుల అరుణ్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మహమ్మద్ అబ్రార్, సీనియర్ నాయకులు మెరుగు భోజన్న, అచ్యుతానంద రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు ఉమేష్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.